# కర్నూలు | నంద్యాల వార్త

29 మే 2025 గురువారం పేజీలు 4


## రైతులకు క్రాప్ లోన్ మంజూరులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.

**: ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్**

**ఆదోని మే 28 ప్రభాతవార్త :**

రైతులకు క్రాప్ లోన్ల మంజూరులో ఎటువంటి అవరోధాలు కలగకుండా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు బ్యాంకింగ్ రంగ ప్రతి నిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ. రైతులు సమయానికి క్రాప్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే, వారు అర్హులైతే వెంటనే రుణం మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ విధానాల ప్రకారం అర్హులైన రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఆలస్యం జరగకుండా చూడాలని, రుణాల మంజూరు చేసే విషయంలో రెవెన్యూ సంబంధించిన అంశాలు సమస్య ఉంటే వాటిని సంబంధించిన తాసిల్దారులతో నివృత్తి చేసుకొని, సమస్యను పరిష్కరించి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని వ్యవసాయ శాఖ అధికారి బాల వర్ధి రాజు, ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ అధికారి ఖాద్రి, ఆదోని కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ రాజేష్ రాజు మోహన్, డివిజన్లోని తాసిల్దారులు పాల్గొన్నారు.



## పట్టుబడిన అక్రమ మద్యం ధ్వంసం..

**– 31 కేసులకు సంబందించి రూ.లక్ష, 42వేలు విలువైన మద్యం..**

**– మార్కెట్ యార్డులో టాటాసుమోతో తొక్కివేత..**






**కోసిగి, మే 28, ప్రభాతవార్త**

కర్ణాటక మద్యం నియంత్రణలో భాగంగా వివిధ కేసుల్లో పట్టుకున్న కర్ణాటక మద్యం 320 టెట్రా ప్యాకెట్లను ఎక్సైజ్ జిల్లా అధికారులు టాటాసుమోతో తొక్కించి ధ్వంసం చేసారు.. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డు లోని ఖాళీ స్థలంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి, ఎస్ఐలు కార్తీక్ సాగర్, నాగేంద్రలు అక్రమ మద్యం 320 లీటర్లను ధ్వంసం చేసి కాల్చివేసారు..ఈ సందర్భంగా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ వివిధ కేసుల్లో అక్రమంగా రవాణ అవుతూ పట్టుపడిన కర్ణాటక మద్యం సుమారు 320లీటర్లను జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీదేవి ఆదేశాల మేరకు ట్రాక్టర్‌తో ధ్వంసం చేసి కాల్చివేయడం జరిగిందన్నారు..డివిజన్ పరిదిలో ఎవరైన అక్రమంగా కర్ణాటక మద్యంను రవాణా చేస్తూ పట్టుపడితే మూడోసారి వారిపై పిడి యాక్టును పెట్టి అప్పటికి వారిలో మార్పురాక అలాగే ప్రవర్తిస్తే గ్రామ బహిష్కరణ చేసేందుకు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నల్లమలలో పెద్దపులలకు.. ఏమైంది..!?

- పెద్దపులుల సంరక్షణ చేయాల్సిన అటవీశాఖ అధికారులు ఏమి చేస్తున్నారు
- పెద్ద పులులు ఎందుకు వరుసగా మృత్యు ఘోష పడుతున్నాయి
- అనారోగ్యంతో మరో టి-82పెద్దపులిని గుర్తించలేని అటవీశాఖ
- శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, బైర్లూటి రేంజ్‌లలో పదుల సంఖ్యలో పెద్దపులులు మృతి ఘోష



**ఆత్మకూరు,ప్రభాతవార్త:**

**నల్లమల అటవీ ప్రాంతంలోని నాగార్జునసాగర్, శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యంలో వరుసగా పెద్దపులుల మృత్యుఘోష పడుతునే ఉన్నాయి. వన్యప్రానుల సంరక్షణ పర్యావరణం కాపాడాల్సిన అధికార యంత్రాంగం సామాన్యులకు వన్యప్రాని చట్టం 1972 యాక్టును నమోదు చేసి అక్రమ కేసులను బనాయిస్తుంటారు. అయితే ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని శ్రీశైలం రేంజ్‌లో టి-82 పెద్దపులి ఆనారోగ్యంతో బాధపడుతున్నట్లు అధికారులకు తెలిసిన విషయమే ఈనెల 27వతేదిన టి-82 ఆడపులి ఆనారోగ్యంతో ఉంది ఆ పులి ఏమైంది ఎక్కడా ఉంది అనే విషయం నేటికి అంతుచిక్కడం లేదు. ఈ విషయంపై ఆత్మకూరు అటవీశాఖ అధికారి సిబ్బందితో, అధికారులతో వెటర్నరి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నట్లు సమాచారం.**

ఎవరైన అడవిలోకి ప్రవేశిస్తే ట్రెస్ పాసు క్రింద కేసులు నమోదు చేసే అటవీశాక అధికారులు పెద్దపులులు తిరుగే ప్రదేశంలో నాగార్జునసాగర్ – శ్రీశైలం పెద్దపులులు అభయారణ్యంలో ఓ పెద్దపులి నడుచుకుంటూ వెళ్తున్న వీడియో ఇదివరకే సోషల్ మీడియాలో హాల్‌చల్ చేసింది. కొందరు అటవీశాఖ అధికారులు ఆయా రేంజ్‌లలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మాముల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు అటవీశాక అధికారులు పెద్ద పులి సంరక్షణ ఏ విదంగా నల్లమల అటవీ ప్రాంతంలో ఉందో దీని బట్టి చూస్తే అందరికి అర్థం అవుతుంది. పెద్ద పులులు వరుసగా మృత్యుఘోష పడడంపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే అని తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణ చేయాల్సి న అటవీ అధికారులే అక్రమ సంపాదనకు అవినీతికి పాల్పడిన్నట్లు తెలుస్తుంది. ఎన్‌ఎస్‌టిఆర్ పరిధిలోని పెద్దపులుల అభయారన్యంలో ఇలాగే కొనసాగితే పెద్దపులికి ప్రమాదం పోంచిఉందని చెప్పవచ్చు. పర్సంటేజ్‌ల కోసం పాకులాడుతున్న అటవీశాఖ క్షేత్రస్థాయి అధికారులు పెద్దపులి సంరక్షణపై ఇంత నిర్లక్ష్యం చేయడం ఇదే మొదటిసారని చెప్పవచ్చు. అవినీతికి అడ్డంపట్టే విదంగా తయారైన కొందరు రైంజర్లు పై అటవీశాఖ అధికారులు...





ఫైల్‌ఫోటో





• వివరాలు 2లో


## అక్రమ మద్యం దాడుల్లో పట్టుబడిన.. వాహనాలు వేలం..

**– వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.4,19,490 ఆదాయం..**

**కోసిగి, మే 28, ప్రభాతవార్త**

అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వివిధ ద్విచక్ర వాహనాలతో పాటు ఒక కారును జిల్లా ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణరెడ్డి నేతృత్వంలో బుధవారం ఎక్సైజ్ శాఖ అధికారులు వేలంను నిర్వహించారు.. కోసిగిలోని ఎక్సైజ్ కార్యాలయం ఆవరణంలో ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి, ఎస్ఐలు కార్తీక్‌బాబు, నాగేంద్రల ఆధ్వర్యంలో అక్రమ మద్యం రవాణాలో పట్టుకున్న వాహనాలలో 45 ద్విచక్ర వాహనాలనువేలం వేయడం జరిగింది.. కాగా 45 వాహనాలలో 45 ద్విచక్ర వాహనాలకు పోటీపోటీగా వేలం పాట జరిగింది..ఈ సందర్భంగా వేలం పాటల్లో పలువురు పాల్గొని వేలం పాటలను ఒకరిపై ఒకరు మరీ పోటీ పడ్డారు.. ఈ వేలం పాటల్లో 45 ద్విచక్ర వాహనాలు మాత్రమే వేలం పాటల్లో పాడారు..ఇంకా కొన్ని మిగతావి అలాగే ఉంచడం జరిగింది.. ఈ 45 వాహనాలకు సంబందించి రవాణా శాఖతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ఖరీదుకు గానూ 58.83 శాతం అధికంగా వేలం జరిగింది..ఈ వేలం పాటలో రూ.4,19,490లు ఆదాయం వచ్చిందని అంటే ప్రభుత్వంకు సంబందించి 332 శాతం ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కిశోర్‌కుమార్, మునిరంగడు, భరత్, రవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



## సినీపరిశ్రమలో కథానాయకుడిగా.. రాజకీయాల్లో ప్రజానేతగా.. తిరుగులేని మనిషి ఎన్‌టిఆర్

**నంద్యాల, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి**

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్దిగా నమ్మిన మహానేత స్వర్గీయ ఎన్‌టిరామారావు అని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్‌లు కొనియాడారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో నంద్యాలలో బుధవారం ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహంచారు. నంద్యాలలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద యుగపురుషులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరితారకరామారావు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ అధికారం అన్నది అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్దాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి తెచ్చి ఆచరించి చూపిన మహానీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. అప్పటివరకు ఓటు బ్యాంకులుగా పరిగణించబడిన పేదల కడుపులోని ఆకలిని, బతుకులని కష్టాలను తొంగిచూసిన తొలి రాజకీయనాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. ప్రతి తెలుగువాడు గర్వించేలా సినీ రాజకీయరంగాల్లో ఒక అసాధారణ చరిత్ర సృష్టించిన ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా ఆ విశ్వవిఖ్యాతుని ఆదర్శాలను సామాన్యుడిగా జన్మించి అసామాన్య చరిత్రను సృష్టించిన మహానీయుడిని స్మరించుకోవడం ఆనందదాయకమనా న్నరు. జనంలో రాజకీయచైతన్యానికి నాంది పలికి తెలుగువారి జీవనగతినే మార్చిన వ్యక్తి అన్నారు. ఎన్‌టిఆర్ సంస్కరణల ద్వారా ఎందరోపేదలకు న్యాయం జరిగిందన్నారు. ఆస్తిలో ఆడపిల్లకు సమానహక్కు, రెండురూపాయలకే కిలో బియ్యం, మండల వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రజారంజకమైన పాలన అందించిన నాయకుడన్నారు. తెలుగుదేశంపార్టీ స్థాపనతోనే దేశంలో మొదటిసారిగా సంక్షేమపాలనకు శ్రీకారం చుట్టారన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే కాకుండ అధికారానికి అర్థం చెప్పి ఆచరించి చూపారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి పాలనాసంస్కరణలకు బాటలువేశారన్నారు. ప్రజలవద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజల సేవకుడు ఎన్‌టిఆర్ అని రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, ఎవిఆర్.ప్రసాద్, దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.బాబన్, టిడిపి పట్టణ అధ్యక్షులు మనియార్‌ఖలీల్, నంద్యాల మండల అధ్యక్షులు మునగాలవిశ్వనాథ్‌రెడ్డి, నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్లు ఖండేశ్యాంసుందర్‌లాల్, శ్రీదేవి, జైనబి, నాగార్జున పెద్దఎత్తున నంద్యాల అసెంబ్లీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ అనుసంధానం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

**: జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి పోస్టల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయక్**

**కర్నూలు మే 29 ప్రభాతవార్త :**

ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఖాతాదారులు ఆధార్ తో బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకోవాలని కర్నూలు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లావ్యాప్తంగా ఖాతాల అనుసంధానం విషయంలో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషని సంప్రదించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా వారి ఖాతాలను పోస్టల్ సేవింగ్స్ ద్వారా అనుసంధానం చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు పోస్టర్ సూపరిండెంట్ మాట్లాడుతూ తపాలా శాఖకు లిఖితపూర్వక ఆదేశాలు ప్రభుత్వం జారీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలకు నేరుగా నగదు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. ఎస్ పి సి ఐ విధానం కింద ఆధార్ తో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో సుమారు 51 లక్షల మంది బ్యాంకు ఖాతాలు సీడింగ్ లేని కారణంగా తమ శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని ఈ సందర్భంగా తెలియజేశారు. తపాలా శాఖ సచివాలయ సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5న ఆధార్ సీడింగ్ ఎంపీ సీఐ లింకు పాటు వారికి నూతన పోస్టర్ బ్యాంకింగ్ ఖాతాలు తెరువనున్నట్లు చెప్పారు. ఆధార్ సీడింగ్ చేసిన పోస్టల్ సేవింగ్ పాతాళ పథకాల నగదు ఏ పోస్ట్ ఆఫీస్ లోనైనా తీసుకోవచ్చని తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు



## తెలుగుఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయులు ఎన్‌టిఆర్

**- సీమను సస్యశ్యామలం చేసిన ఘనత ఎన్‌టిఆర్‌దే : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి**

తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరితారకరామారావు అని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్‌టిఆర్ 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింటుకలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, పర్యాటకశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఘనంగా జరుపుకొంటున్నామన్నారు. ఎన్‌టిఆర్ గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారన్నారు. ఇప్పటికే ఎన్నో చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయాయన్నారు. ఎన్‌టిఆర్ నుంచి సమయపాలన, మంచితనం, ఇచ్చినమాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు ఎన్నో ఉన్నాయని, వాటిని యువత స్ఫూర్తిగా తీసుకుని వారి జీవితాలకు అన్వయించుకోవాలని సూచించారు. ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్రముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు విశిష్టసేవలు అందించారని కొనియాడారు. కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో జిల్లాలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు అవిరళ కృషి చేశారని కలెక్టరు తెలిపారు. జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశస్థూలదేశియోత్పత్తి పెంచడానికి ఎంతో దోహదపడిందన్న విషయాలను మంత్రి ఎన్ఎండి.ఫరూక్, శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడి ల నుంచి తెలుసుకున్నామ న్నారు. జిల్లాకు కలెక్టరుగా వచ్చినప్పటి నుంచి ఎన్‌టిఆర్ గురించి ఎన్నోవిషయలు తెలుసుకున్నానన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉదయాన్నే అధికారులకు ల్యాండ్‌లైన్ ద్వారా ఫోన్‌చేసి పలు అంశాలపై ఆరా తీసేవారని, ప్రతి వారం సంబంధిత మంత్రిని, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఇంటికి ఆహ్వనించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలనపై చర్చించేవారని కలెక్టరు తెలిపారు. ఎన్‌టిఆర్ నాయకత్వాన్ని కొనసాగిస్తూ వారి సంతతి రాజకీయ, రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున నిర్వహిస్తున్న పద్మశ్రీనందమూరి తారకరామారావు జయంతి వేడుకలకుహాజరైన వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతకుముందు సురవ శరణ్యత సంఘం అధ్య క్షులు గెలివిసహదేవుడు, శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు నందమూరితారక రామారావుకు సంబ ధించి పలు అంశాలను ప్రస్తావించారు. అనం తరం బాల్‌భవన్ విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు కలెక్టర్

## ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

**కర్నూలు మున్సిపల్, మే 28, ప్రభాతవార్తః**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. నందమూరి తారకరామరావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్‌జయంతిని పురస్కరించుకొని నగర పాలక కార్యాలయంలో ఆయనచిత్రపటానికిపూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు రెండు రూపాయలకే బియ్యం, తాలూక వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తివాట హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాందిపలికారని కొనియాడారు. చిన్నగ్రామంలో జన్మించి దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్లకుండా స్థానిక ఆంధ్రప్రాంతానికి సాగునీటిని అందించే ఒదుకు కృషిచేసిన మహానీయులు ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్యాదికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, అకౌంట్స్ అఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుడు సేవలు నేటికి మరవలేనివి

**: పట్టణంలో ఘనంగా ఎన్‌టిఆర్ 102వ జయంతి వేడుకలు**

**: ముఖ్య అతిథులుగా హజరైన డిఎస్పీ, మున్సిపల్ కమీషనర్, సిఐ, ఎస్ఐ, తెలుగు తమ్ముళు**

**ఆత్మకూరు,మే28,ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నటవిశ్వరూప విఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకల సందర్భంగా బుదవారం పట్టణంలోని గౌడ్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలతో ప్రత్యేక ఆలంకరణ చేసిన టిడిపి సీనియర్ నాయకులు పాణ్యం కృష్ణయ్య ప్రతి సంవత్సరం ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను పెద్దఎత్తున్న నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు ఆర్.రవీంద్రబాబు, వరదరాజ స్వామి ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు షాబుద్దిన్ ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం పోలీసు, మున్సిపల్ అధికారుల ఆద్వర్యంలో కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ఎన్‌టిఆర్ 102వ జయంతి వేడుకలను పెద్దఎత్తున్న నిర్వహించుకోవడం జరిగింద న్నారు. ఒకవైపు సినిమాలలో కథానాయకుడిగా నటించి ప్రేక్షకులకు దగ్గరై మరోవైపు రాజకీయంగా 1984 సంవత్సరంలో టిడిపి పార్టీ స్థాపించి ఆంధ్రప్రజల ముఖ్యమంత్రి ఎన్నో సేవలు అందించిన మహనీయుడుని సేవలు నేటికి ప్రజలో చెరగని ముద్రగా నిలచిందని గుర్తు చేశారు. ఎన్‌టి రామారావు స్వర్గీయులు అయిన ప్రజలో ఆయన చిరనీయంగా నిలిచారని కొనియడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివప్రసాద్‌రెడ్డి, రాంమూర్తి, మిట్టకందాల మహ్బూతుల్లా, రామనర్సయ్య, దినకర్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు మోమిన్ గౌస్‌లాజం, మాజీ ఎంపిటిసి కురువ శ్రీనివాసులు, యూనస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# నల్లమలలో పెద్దపులలకు.. ఏమైంది..!?

(మొదటి పేజీ తరువాయి ) :
విధాన చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. పర్యావరణ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు కేటాయించి వన్యప్రాణుల సంరక్షణ చేయాల్సిన అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు అటవీ డివిజన్లో వరుసగా పెద్దపులులు మృత్యుఘోష పడుతున్న ఆనారోగ్యంగా తిరుగుతున్న టి–82 (ఆడపులి)జాడను నేటికి కనుకోలేక పోవడం వారివైఫల్యం ఎలా ఉందో దీని చూస్తే అర్థం అవుతుందని చెప్పవచ్చు. ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్లో గడచిన ఐదేళ్లలో పదుల సంఖ్యలో పెద్దపులులు మృత్యు ఘోష... గత నెలలో ఆత్మకూరు రేంజ్‌లోని గుమ్మడాపురం బీట్ పరిధిలో ఓ పెద్దపులి ఆనారోగ్యంతో మృతి చెందిన సంఘటన నెల రోజుల తర్వాత అటవీశాఖ అధికారులు గుర్తించడం ఆ విషయం సోషల్ మీడియాలో పెద్దఎత్తున్న వైరల్‌గా మారింది. పెద్దపులి ఆనారోగ్యంతో మరణించిందని అధికారులు, ఉన్నతాధికారులు తనీఖీలు నిర్వహించాల్సి ఉంది. విధి నిర్వహణలో ఉన్నతాధికారులు పెద్దపులి సంరక్షణకు.. ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే తరుచూగా ఏదో ఒక రేంజ్‌లో పెద్దపులులు మృత్యుఘోష పడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఆత్మకూరు డివిజన్‌లో మృతి చెందిన పెద్దపులులు వివరాలు 2021 మే 11న ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి రేంజ్‌లో పెద్దఅనంతపురం సెక్షన్‌లో పెద్దపులి మృతి చెందిన సంఘటనను అటవీశాఖ అధికారులు ఆలస్యంగా గుర్తించారు. 2022 ఆగస్టు 9వతేదిన ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని వెలుగోడు రేంజ్‌లో పులిమెడకు ఉచ్చుతో పెద్దపులి మరణించినట్లు గుర్తించారు. 2023 ఏప్రిల్ 12తేదిన ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని శ్రీశైలం రేంజ్ పెచ్చెర్వు సెక్షన్ పరిధిలో ఒక పులి మృతి చెందిన్నట్లు అధికారులు గుర్తించారు. వీటితో పాటు గుమ్మడాపురం ప్రాంతంలో నాలుగు పులి కూనల తల్లి కనుమరుగైన విషయానికి టిఎఫ్ 108 పులిగా గుర్తించారు. వాటి ఆచూకి ఇంత వరకు కనిపించలేదు. టి29 పెద్దపులి ఆచూకి ఏమైంది అనేది అటవీశాఖ అధికారులు గోప్యంగా ఉంచారు. నల్లమల అటవీ ప్రాంతంలో కొన్ని పులులు ఆనారోగ్యంతో మృత్యుఘోష పడుతుంటే మరి కొన్ని పెద్ద పులులు ఉచ్చులో పడి మృతి చెందిన సంఘటనలు తరుచూగా ఆత్మకూరు అటవీ డివిజన్‌లో జరుగుతునే ఉన్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలో ఒకపెద్దపులి ఆనారోగ్యంతో తిరుగుతున్న విషయాని అటవీశాఖ అధికారులు ఇది వరకే గమనించిన విషయం అందరికి తెలిసిందే. ప్రస్తుతం ఈ పులి పరిస్థితి ఎలా ఉంది ఎక్కడా ఉంది అనే విషయం బయటికి పోకలేదు. ఆనారోగ్యంతో తిరుగుతున్న ఆ పులి జాడ ఎక్కడా ఉంది అనే విషయం అటవీశాఖ అధికారులకు అంతుచిక్కడం లేదు అనే విమర్శలు వన్యప్రాణుల ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఈ పులిని సంరక్షణ చేస్తారా లేక ఎక్కడో చెట్ల పోదలో మృతి చెందిన సంఘటన మాదిరే చూస్తారా అనే విషయం తెలియాల్సి ఉంది.

**ఈ విషయంపై ఆత్మకూరు అటవీశాఖ వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా..**
శ్రీశైలం రేంజ్‌లో గత పది రోజుల నుంచి టి–82 ఆడపులి ఆనారోగ్యంతో తిరుగుతున్న విషయాని తెలిసిన మరుక్షణమే సిబ్బందితో కలిసి వాటి ఆరోగ్య జాగ్రత్తలు పర్యవేక్షణ చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆత్మకూరు అటవీశాఖ వన్యప్రాని విభాగం అధికారి డిప్యూటి డైరెక్టర్ సాయిబాబు బుధవారం ప్రభాతవార్తతో తెలియజేశారు.

**ఈ విషయంపై శ్రీశైలం అటవీశాఖ క్షేత్రస్థాయి అధికారి సుభాష్‌ను ప్రభాతవార్త బుధవారం చరవాణి ద్వారా సమాచారం కోరగా..**
శ్రీశైలం రేంజ్‌లోని టి–82 ఆడపులి ఆనారోగ్యంగానే ఉందని ఆ ఆడవిలో తిరగడం జరుగుతుందని గుర్తు చేశారు. వాటిని ట్రాప్ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు అటవీశాఖ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబు పర్యవేక్షణలో శ్రీశైలం రేంజ్‌లోని అటవీక్షేత్ర స్థాయి అధికారి సుభాష్ ఆద్వర్యంలో సిబ్బందితో కలసి ఆనారోగ్యంతో తిరుగుతున్న పెద్దపులిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని వివరించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కొలిమిగుండ్ల, మే 28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధ వారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు కొలిమిగుండ్లలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీనందమూరి తారకరామరావు 102వ జయంతి వేడుకలను మండల టిడిపి ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడుతూ ఆ మహనీయునికి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సాయినాథ్‌రెడ్డి, సురేష్‌నాయుడు, డిష్ గోపాల్, నాగ కులాయి, మంగళి శేఖర్, నరసయ్య, మద్దిలేటి, నాగేశ్వర్‌రావు, పుల్లయ్య, కంబం రామయ్య, సురేష్, శ్రీను, బాషా, రాంమోహన్, అఫీస్ గోపాల్, వెంకటయ్య తదితరులు పాల్గొనా న్నరు.

## ఇంటిస్థలాలకోసం వచ్చేనెల 2న నిర్వహించే

: రాష్ట్ర వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి
– సిపిఐ నాయకులు రామచంద్రయ్య, గిడ్డయ్య



**కల్లూరు, మే 28, ప్రభాతవార్త :** పేదప్రజలకు పట్టణాల్లో రెండుసెంట్లు, గ్రామీణప్రాంతాల్లో మూడుసెంట్ల ఇళ్లస్థలాలు ఇవ్వడంతో పాటు గృహనిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరుతూ వచ్చేనెల2న సిపిఐ రాష్ట్రసమితి పిలుపుమేరకు అన్ని మండలకేంద్రాల్లో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు కోరారు. బుధవారం స్థానిక సిఆర్‌భవన్ నందు ఆందోళనకు సంబంధించి పోస్టరును విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇచ్చిన హామీనీ వెంటనే అమలుచేయాలన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేయాలని, రైతులకు పెట్టుబడుల క్రింద ఇస్తామన్న రూ.20వేలు వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలన్నారు. 90శాతం సబ్సిడీతో రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లోని ఎంఆర్‌ఓ కార్యాలయాల ముందు వచ్చేనెల2న జరిగే ఆందోళనలో అధికసంఖ్యలో ప్రజలు, సిపిఐ నాయకులు, పజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార ్యదర్శి ఎస్.మునెప్ప, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.జగన్నాథం, సిపిఐ నగర సహాయకార్యదర్శులు దంబోళం శ్రీనివాసరావు, మహేష్, నగరకార్యవర్గసభ్యులు గిడ్డమ్మ, సోమన్న, నాగరాజు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి శరత్, తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలి

– సీపీఎం నాయకుల డిమాండ్

**దేవనకొండ, మే28, ప్రభాతవార్త;** పంటల బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని సీపీఎం జిల్లా నాయకులు వీరశేఖర్, పార్టీ పట్టణ కార్యదర్శి ముక్కెళ్ల అశోక్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఇన్‌చార్జి బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల బీమా మొత్తాన్ని రైతులే చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. రైతుల పంటల బీమాను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేంద్ర, రంగన్న, రాము, రంగడు, నాగన్న, కుమార్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**కొత్తపల్లె, మే 28, ప్రభాతవార్త:** యోగా సాధనతో శారీరక, మానసిక సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ప్రతి ఒక్కరిలో యోగా దినచర్య కావాలని ఎంపీడిఓ మేరీ సూచించారు. 11వ అంతర్జాతీయ దినోత ్సవం సంద ర్భంగా మండల కేంద్రం కొత్తపల్లెలోని వెన్నెల గార్డెన్స్ నందు బుధవారం ఆయుష్ డాక్టర్ జమానుల్లా అధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు ప్రతిరోజు యోగా చేసుకోవాలని యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, ట్రైనర్లు అన్నమ్మ, శైలజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్

– పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ ఎనలేని కృషి
– టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి
– ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**దేవనకొండ, మే28, ప్రభాతవార్త;**
తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యకి మరియు పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ముఖ్య మంత్రి, టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామావు (ఎన్టీఆర్) టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు మండలకేంద్రమైన దేవనకొండలో బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివన్నినరు. టీడీపీ పార్టీని స్థాపించిన కేవలం 9 నెలల్లోనే పార్టీ అధికారం లోకి వచ్చిందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలిపిన మహనీయుడు ఎన్టీఆర్ అని చెప్పారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు బండ్లయ్య, చాంద్‌బాషా, దస్తగిరి, రమేష్, నాగరాజు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుగంగ ప్రధాత ఎన్టీఆర్

–మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి



**బండిఆత్మకరు, మే 28, ప్రభాతవార్త:** తెలుగుగంగ ప్రధాత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ ్యక్షుల లాయర్ నాగ కృష్ణారెడ్డి అన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యా లయం నుంచి కార్యకర్తలు నాయకులతో ర్యాలీగా వెళ్లి బస్టాండ్ అవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నాయకులు కార్యకర ్తలు కేక్‌కోసి సంబరాలుచేసుకున్నారు. ఈసందర ్భంగా మండల అధ్యక్షులు లాయర్ నాగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీతో కోట్లాడి తెలుగుగంగను తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమం త్రి నందమూరి తారకరావుదే అన్నారు. రైతుల సమస్యలపై బుడ్డా వెంగల్‌రెడ్డితో చర్చించి 1987లో తెలుగుగంగకు పునాది వేశారు. రైతాంగానికి రెండుకార్లు సాగునీరు అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈప్రాంత రైతాంగం ఎన్టీఆర్‌ను ఆరాధ్యదైవంగా భావిస్తారన్నారు. నందమూరి తారకరామరావు ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలనిపిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నికోణాల్లో మండలాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తానన్నారు. ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు, కంచర్ల సురేష్‌రెడ్డి, మనోహర్‌చౌదరి, పాల సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, సాయిబాబా రెడ్డి, ముమ్మడి నాగేంద్రారెడ్డి, మద్దిగారి మదన్‌భూపాల్, పాపయ్య, మల్లిఖార్జున, జాకీర్, సుబ ్బరాయుడు,నాగిరెడ్డి, బైరెడ్డి, మౌలిసు, పాల నాగిరెడ్డి, సెట్ నాగేశ్వర్‌రెడ్డి, లింగాపురం బాబు, చలమయ్య, బాబురెడ్డి, చాంద్‌బాష, కామిరెడ్డి శ్రీను, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గోనెగండ్ల,మే,28,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం దివంగత నేత మాజీ సీఎం ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.టీడీపీ కార్యాలయంలో తెలుగు దేశం నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఆయన రాష్ట్రనికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మహిళలకు ఆస్తిలో సమానహక్కులను కల్పించారాని,పటేల్ పత్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.రాష్ట్రంలో బీసీ అబేంద్కర్‌గా ఆయన స్థానం సంపాధించారని తెలిపారు.తెలుగుజాతి ఉన్నంత వరకు ఆయన పేరు నిలిచి ఉంటుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గోనెగండ్ల పట్టణ అధ్యక్షుడు రమేష్‌నాయుడు,నూరఅహ్మద్,మాబువలి,టమోటా ఉసేన్,కడపల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ఎన్టీఆర్,బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## తనకు ప్రాణహాని ఉందని పోలీసులను అశ్రయించిన ఈరమ్మ

**కర్నూలు హాస్పిటల్, మే 28, ప్రభాతవార్త:** పొలం సమస్యపరిష్కరించాలని మంత్రాలయం నియోజకవర్గ కోసిగి మండలంకు చెందిన బాదితురాలు ఈశ్వరమ్మ కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కోసిగిలో సర్వేనం.76–ఏ1లో ఈరమ్మకు మూడున్నర ఎకరాల పొలం ఉంది. ఈపొలానికి పక్కనున్న నరసయ్యకు చెందిన పొలం ఉందని తెలిపారు. తమ పొలంలో హద్దులు దాటి తమ పొలంలోకి నరసయ్య వస్తున్నారని ఆమె తెలిపారు. ఈవిషయంలో తమ కుటుంబ సభ్యులపై నరసయ్య దాడికి పాల్పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. దాడి సమయంలో తమను కుక్కలు కాపాడాయన్నారు. తనపై తప్పుడు కేసులు సైతం పెట్టారని ఈరమ్మ తెలిపారు. తమపై దాడిచేసిన వారి నుండి ప్రాణహాని ఉందని పోలీసులు తమకు న్యాయంచేయాలని కోరారు.

## అవోపా పట్టణాధ్యక్షుడికి ఎస్‌జేపీ పాఠశాల సిబ్బంది ఘన సన్మానం

– డా.వంకదారు శ్రీనాథ్‌గుప్తా సేవలు కొనసాగించాలని పిలుపు



**ఆదోనిలీగల్, మే28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణ అవోపా అధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవాకర్త డా. వంకదారు శ్రీనాథ్‌గుప్తాను గుంతకల్‌లోని ఎస్‌జేపీ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా వేసి సత్కరించారు. ఇటీవల ప్రజాసేవలో భాగంగా సంఘసేవ కేటగిరిలో బంగారు నంది అవార్డు, భారత సేవారత్న అవార్డు, డాక్టరేట్‌లను వంకదారు శ్రీనాథ్‌గుప్తా పొందారు. చిన్నతనంలో శ్రీనాథ్‌గుపా చదివిన గుంతకల్ పట్టణంలోని ఎస్‌జేపీ ప్రభుత్వ పాఠశాల కావడంతో, ఉపాధ్యాయ సిబ్బంది ఆయనకు శాలువా వేసి పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో 1985–90 బ్యాచ్ కాలంలో విద్యను అభ్యసించిన వంకదారు శ్రీనాథ్‌గుప్తా నేడు ప్రజాహిత కార్యక్రమాలు, సంఘసేవ చేస్తూ ఇన్ని అవార్డులు పొందినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆ పాఠశాల గురువుగా తమకెంతో సంతోషదాయంగా ఉందన్నారు. పాఠశాలకు పేరు, ప్రతిష్టతలు, వన్నె తెచ్చారని ఎంతోమంది విద్యారు ్థకు శ్రీనాథ్‌గుప్తా ఆదర్శంగా నిలుస్తారని ఉపాధ్యాయులను, పాత్రికేయులను విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, బాహేష్, జ్యోతి, ప్రమీలరాణి, సత్యనారాయణ, శ్రీరాములు, పోలీస్ కానిస్టేబుల్ కుమార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల స్మశానవాటికకు దారి చూపండి

: సిద్దాపురం ఎత్తిపోతాల కాల్వ రావడంతో తప్పని ఇబ్బందులు
: వర్షాకాలంలో నడుములలోతు నీళ్ళలో శవాని తీసుకెళ్లడం కష్టాంతారం

**ఆత్మకూరు,మే28,ప్రభాతవార్త:**



భూమిమీద జన్మనిచ్చిన ప్రతి మనిషి ప్రాణం పోయిన తర్వాత ఆ మట్టిలోనే కలసి పోవడం సర్వసాదారణం అయితే ప్రతి గ్రామంలో మనిషి ప్రాణం పోయిన తర్వాత ఆయా సామాజిక వర్గాలకు చెందిన స్మశానవాటికలను ఏర్పాటు చేసుకున విషయం అందరికి తెలిసిందే. అయితే సంవత్సరాలు గతించిన ఈ గ్రామ సమస్య నేటికి తీరడం లేదు. ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టిన ఫలితం కనిపించడం లేదు. వర్షాకాలంలో నడుములోతు నీళ్ళలో శవాని మోసుకుంటూ స్మశానికి చేరే పరిస్థితి నెలకొంది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బాపనంతాపురం గ్రామంలోని మాదిగల స్మశాన వాటికకు వెల్లాలంటే సిద్దాపురం ఎత్తిపోతాల కాల్వలను దాటుకోని శవాని మోసుకుంటూ వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఎండకాలం కావడంతో ఈ కాల్వలో నీటి ప్రవహాం లేకపోవడంతో ప్రజలు స్మశానికి కాల్వలో నుంచి వెల్లడం జరుగుతుంది. ఎస్సీ కాలనీలో మాదిగలు స్మశానవాటికకు వెళ్లాలంటే తప్పని సరిగ్గా తిప్పలు పడక తప్పడం లేదు. ఈ కాల్వపై ఒక బ్రిడ్జిని నిర్మాణం చేపడితే స్మశాన వాటికి శాశ్విత పరిష్కారం చూపిన వారవుతారు. ప్రభుత్వాలు మారీన ఈ స్మశాన వాటిక రహదారి వ్రాత మారడం లేదు. ఇప్పటికైన అధికారులు, ప్రజా పాలకులు స్పందించి బాపనంతాపురం గ్రామంలో మాదిగల స్మశానవాటికకు శాశ్విత పరిష్కారం చూపాలని గ్రామంలో ఓ శవాని మోసుకుంటూ కాల్వ దాడుకుంటు వెళ్తున్న చిత్రాని మీడియాకు పంపించడం జరిగింది.

## మందకృష్ణ కు పద్మశ్రీ రావడం పట్ల హర్షం..!

**పెద్దకడుబూరు మే 28 ప్రభాతవార్త:**



తెలంగాణ నుంచి ప్రజా వ్యవహారాల రంగంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకోవడం పట్ల మాజీ ఎమ్మార్పీఎస్ నాయకులు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న బుధవారం హర్ష వ్యక్తం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంద కృష్ణ మాదికులకు ఏబిసిడి వర్గీకరణ కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేశాడని అలాగే సమాజంలో ఏ వర్గానికి అన్యాయం జరిగినా ముందుండి పోరాటం చేసిన నాయకుడు శ్రీ మందకృష్ణ మాదిగ అని ఆయన సేవలను కేంద్ర ప్రభుత్వము గుర్తించి పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయడం అభినందనీయమన్నారు ఎలాంటి స్వార్థం లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు వర్గీకరణ విషయంలో పట్టు వదలని విక్రమార్కుడిగా దేశంలో అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి సుదీర్ఘ పోరాటాలు చేసి వర్గీకరణ సాధించారన్నారు భవిష్యత్తులో మందకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన కోరారు

## ఉర్దూ పాఠశాల కాలనీ సమస్యలను పరిష్కరించాలి.

**ఆదోని మే 28 ప్రభాతవార్త**

ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 23వ వార్డు భీమ్ రెడ్డి కాలనీలో విద్యార్థులకు ఉర్దూ పాఠశాల కాలనీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథిని బుధవారం ఎమ్మెల్యే నివాసం నందు ఎమ్మెల్యేను కలిసి వివరించిన బిజెపి నాయకులు లలితా మధుసూధన శర్మతో పాటుగా భీమ్ రెడ్డి కాలనీ వాసులు విన్నవించారు. బుధవారం కాలనీవాసులు పెద్దసంఖ్యలో ముస్లిం మైనారిటీలు నివాసం ఉంటున్నారని అక్కడి పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాల గాని అంగన్వాడీ పాఠశాల గాని ఉర్దూ పాఠశాల గాని లేకపోవడముతో పిల్లలు చదువుకోవడానికి కల్లుబావి లేదా ఆర్ ఆర్ లేబర్ కాలనీ స్కూలుకు వెళ్ళవలసిన పరిస్థితులు ఉన్నాయి.చిన్నపిల్లలు ఆలూరు రోడ్డు పైన స్కూల్ వెళ్ళేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి ఎమ్మెల్యే పార్థసారథి మా కాలనీలో ఉర్దూ పాఠశాల మరియు అంగన్వాడీ పాఠశాల ఏర్పాటుకు స్థలము కేటాయించి, పాఠశాల భవనాలు ప్రభుత్వం ద్వారా నిర్మించాలని పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొని విన్నవించారు.అలాగే భీం రెడ్డి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలతో పాటుగా విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో చాలా కూటుంబాలు చీకటిలో మగ్గుతున్నారని కాలనీ మహిళలు ఎమ్మెల్యే పార్థసారథి కి తమ బాధలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, బిజెపి కో కన్వీనర్ నాగరాజు గౌడ్, ఆదోని పట్టణ సౌత్ జోన్ అధ్యక్షుడు మహబూబ్ భాషా, మస్తాన్, మహబూబ్ భాషా తో పాటుగా పెద్ద సంఖ్యలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## అందని ధ్రాక్షలా ఆట పరికరాలు

**ఎమ్మిగనూరు రూరల్ మే 28 ప్రభాతవార్త :** అందని ద్రాక్షలా అట పరికరాలు ఉన్నాయని పట్టణ ప్రజలకు సేదతీర్చే వనప్రదేశంగా, పిల్లలకు ఆటలకు కేంద్రంగా, యువతకు వ్యాయామ వేదికగా, వృద్ధులకు వాకింగ్ ఉపయోగపడుతున్న మాచాని సోమప్ప మున్సిపల్ పార్క్ (పెద్ద పార్క్) ను ప్రస్తుతం అంధకారంలో ఉంది. పార్క్‌లోని ఆటపరికరాలు, వ్యాయామ సామగ్రి పూర్తిగా ధ్వంసమై, తాగునీటి సౌకర్యం లేక, మరుగుదొడ్ల పూర్తిగా నిలిచిపోయి అంధకారంలో ఉన్నది. ఇకనైనా అధికారులు, నాయకలు స్పందించి పెద్ద పార్కు ను అభివృద్ధి చేయాలనీ వారు కోరారు.బుధవారం బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కోటకొండ నరసింహులు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్ తో కలసి మున్సిపల్ కమీషనర్ కు,మునిసిపల్ చైర్మెన్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతు మూడు నెలల్లోపే పార్క్‌కు సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాము, పాడైపోయిన ఆటపరికరాలు, వ్యాయామ పరికరాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తామని, తాగునీటి వసతి, మరుగుదొడ్ల మరమ్మతులు, పార్క్ శుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం రాజు నాయకులు పాలొగొన్నారు.

## శ్రీ శ్రీ పెద్దమ్మవ్వ నెల పూజ కార్యక్రమం





**ఎమ్మిగనూరు గ్రామీణ, మే 28,ప్రభాతవార్త :** శ్రీ శ్రీ పెద్దమ్మవ్వ నెల పూజ కార్యక్రమం మండల పరిధిలోని పార్లపల్లి గ్రామలో నిర్వహించారు. బుధవారం ముందుగా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అన్ని కులసంఘాల మేటీలు పాల్గొని శ్రీశ్రీ పెద్దమ్మవ్వ అమ్మవారికి ఉదయం ఆలయ అర్చకులు అభిషేకం, ఆకుపూజా,అలంకరణ, నైవేద్యం తదితర ప్రత్యేక పూజలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.గ్రామముంతా సుభిక్షంగా ఉండాలని, గ్రామం లోని ప్రజలకు, పిల్లలకు, రైతులకు ఎటువంటి పీడ భాధలు లేకుండా సిరిసంపదలతో తులాతుగాలని అమ్మవారి ని వేడుకుంటూ గత మూడు సంవత్సరాలనుండి గ్రామ దేవత శ్రీశ్రీ పెద్దమ్మవ్వకు ఊరి (భూతపిల్లి ) దేవరను అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంఘా నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, ప్రజలు పాలొగొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో ఎన్టీఆర్ పాత్ర కీలకం

**కొత్తపల్లె, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధిలో ఎన్టీఆర్ పాత్ర ఎంతో కీలకమని టిడిపి నాయకులు మోహన్ అన్నారు. బుధవారం కొత్తపల్లె మండల కేంద్రంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర వ్వహించి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారకరామరావు అసాధారణ జీవితం ఆయన దూరదృష్టి కలిగిన నాయకత్వం, కళాత్మక ప్రతిభ, తెలుగు ప్రజల పట్ల నిబద్దత, ఆంధ్రప్రదేశ్‌పై చెరిగిపోని ముంద్ర వేశారన్నారు.

## పోటోలకు పోజులతో సరిపెట్టుతున్న స్వచ్ఛఅంద్రా, సర్ణాంద్ర

**కోవెలకుంట్ల, మే 28,ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రతి మూవ శనివారము నిర్వహిస్తున్న స్వచ్ఛఅంద్రా–స్వర్ణాంద్ర కార్యక్రమాలు పోటోలకు పోజులతో సరి పోతున్నాయనే అరోపనలు వినవస్తున్నాయి. అలాంటిదే కోవెలకుంట్లఅర్టిసి ఔట గేటులో మురికి చెత్తనే నిదర్శణము.ప్రతి మూడవ శనివారము స్వచ్ఛఅంద్రా, స్వర్ణాంద్ర కార్యక్రమము చేస్తున్నారు. అయితే కోవెలకుంట్ల అర్టిసి బస్టాండు వద్ద ఔట్ గేటువద్ద కాలువలో మురికి చెత ్త కూరుకుని పోవడముతో దురువాసన వెదజల్లుతుంది. ఈదురువాసన సుమారు రెండు మూడు పర్లాంగులు వస్తుంది. బస్టాండు చుట్టు మిని హోటల్‌లు చాలా ఉన్నాయి. కోవెలకుంట్ల అంటే నేటికి రూరల్ మండల కేంద్రమలు ఇక్కడి గ్రామీణ ప్రాంతాల నుండి నిత్యము వందలాది మంది గ్రామీణలువస్తుంటారు. వీరు అయా హోటల్‌ల్లో బోజనము చేయడానికి వెళ్లుతుంటారు అక్కడికి వెల్లితే ఈ దరువాసనము లేని రోగాలు బారీన పడతారు ఇప్పటికి అయిన స్వచ్ఛఅంద్రా,స్వర్ణాంద్రలో ఈ బస్టా ండు ఔటు గేటు వద్ద ఉన్న కాలువను శుభ్రము చేసి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారిని రోగాల బారీన పడకుండా రక్షించాలని కోరుతున్నారు.

## మార్కెట్‌యార్డు నందు ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**కర్నూలు అర్బన్, మే 28, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కర్నూలు మార్కెట్‌యార్డు నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ 102వ జయంతిని యార్డు సెక్రెటరీ ఆర్ జయలక్ష్మీ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాటా ్లడుతూ ముఖ్యమంత్రి అనేక సేవలు అందించడంతో పాటు చలనచిత్రాల్లో తనకంటూ వైవిధ్యపాత్రలను గుర్తుండిపోయేలా పోషించారని నిజజీవితంలోను తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచవేధికపై చాటిచెప్పిన మహనీయుడని ఎనీ ్టఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్‌సెక్రెటరీ వెంకటేశ ్వర్లు, యూడిసి కిషన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రాయలసీమలో అభివృద్ధి, సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలి

**– సిపిఐ నాయకుల డిమాండ్**




**నంద్యాల, మే 28, ప్రభాతవార్త:** రాయలసీమ అభివృద్ధి సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్లనాగేశ్వరరావు ప్రభుత్వాని న్ని కోరారు. నంద్యాల సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముప్పాళ్లనాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.రామాంజనేయులు, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.రంగనాయుడు, జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్‌లు పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా ముప్పాళ్లనాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఒక కీలకమైన దిశ, దశను మహానాడులో ప్రకటిం చాలన్నారు. మహానాడులో రాయలసీమకు నీటి వనరులు అందించే హంద్రీ-నీవా, గాలేరు-నగరి, సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసేలా తీర్మానాలు చేయాలన్నారు. సిపిఐ పార్టీ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిపే మహా సభల్లో భాగంగా ఈనెల 22 నుంచి 25వరకు ఒంగోలులో రాష్ట్రమహాసభలు, జాతీయ మహా సభలు చండీగఢ్‌లో సెప్టెంబరు 25, 26తేదీల్లో జరుగుతాయని తెలిపారు. ముచ్చటగా మూడవ సారి గెలిచి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రధాని నరేంద్రమోదీ ప్రాంతీయపార్టీలను భయ పెట్టి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. పహల్గాంలో తీవ్రవాదులు దాడిచేసి రోజులు గడుస్తున్నా తీవ్రవాదులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మత సామరస్యం, లౌకికవాదం కోసం సిపిఐ రాష్ట్రంలో, దేశంలో అన్ని వర్గాల ప్రజలకు వృత్తుల వారికి అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి కృషి చేస్తుందని నాగేశ్వరరావు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటుధర కల్పించకుండ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంవల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పదేండ్లలో 3లక్షల50వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అదానీ, అంబానీ లాంటి బడాబాబులకు రూ.20లక్షల కోట్లు రుణాలను మాఫీ చేశారన్నారు. సుదీర్ఘఅనుభవం ఉన్న రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎందుకు అమలుచేయలేదని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్లో సకాలంలో విత్తనాలు రైతులకు అందజేయాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కరోనా సమయంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరించాలన్నారు. బెంగళూరు-హుబ్లీ, కర్నూలు నుంచి విజయవాడకు రైళ్లను నడపాలని, గతంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇందుకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చామని, కేంద్ర రైల్వే శాఖ ద్వారా రైళ్లను పునరుద్ధరించే వరకు ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్



**చాగలమర్రి, మే 28, ప్రభాతవార్త:** ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరితారకరామారావు అని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బిసిసెల్ స్పోక్‌పర్సన్ సల్లానాగరాజుయాదవ్ కొనియాడారు. బుధవారం మండలకేంద్రమైన చాగలమర్రిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సల్లానాగరాజు మాట్లాడుతూ ఎన్‌టి.రామారావు తెలుగు, తమిళం, హిందీ, గుజరాతి బాషల్లో సుమారు 300 చిత్రాల్లో నటించారన్నారు.. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరంరెడ్డిభాస్కరరెడ్డి, సీమాంధ్ర బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు టైలర్‌బాష, చోటు, కామిశెట్టిరమేష్, బాలదస్తగిరి, కాశినేని, ఓబులేసు, దస్తగిరి, ఫారుక్, రమణ, హుసేన్, సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**:-రికార్డులు తప్పకుండా మెయింటేన్ చేయాలి :-రైతులకు బిల్లులు ఇవ్వాలి**
**:-మండల వ్యవసాయాధికారి జీరా గణేష్**



**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:** మండలంలోని విత్తనాల డీలర్లు పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండలవ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలపల్లి, రచ్చుమర్రి, మాధవర ం తదితర గ్రామాల్లో ఉన్న విత్తనాల షాప్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రైతులకు బిల్లులు సక్రమంగా ఇస్తున్నారా లేదా అంటూ ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం మండలంలో ప్రస్తుతం సకాలంలోనే వర్షాలు కురిసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సుమారు 32,000 ఎకరాల్లో పత్తిపంటను సాగుచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిదుకాణాదారుడు రికార్డులు తప్పకుండా మెయింటేన్ చేయాలని ఆదేశించారు. పత్తి విత్తనాలను టెస్టింగ్ కొరకు ల్యాబ్‌కు ప ంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విత్తనాల పరీక్షల్లో విత్తనాల నాణ్యత లేకపోతే స్టాకును సీజ్ చేస్తామన్నారు. కావున దుకాణా దారులు రైతులకు తప్పకుండా జిఎస్‌టి బిల్లులనే ఇవ్వాలన్నారు.

## కరువుపనులపై కరువైన నిఘా

**-ఇలాగేనా చేసేది పని -ఉపాధి పనులవైపు కన్నెత్తిచూడని అధికారులు**



**రుద్రవరం, మే 28, ప్రభాతవార్త:** మండలపరిధిలోని పలు గ్రామాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో నిర్వహించే కరువు పనిపై అధికారుల నిఘా కరువైంది. మండలంలోని ఆయా గ్రామాల్లో వేసవి కూలీల జీవనోపాధికోసం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా పనిని కల్పించే దిశగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేసి కూలీలకు పనిని కల్పిస్తుంటే ఇందుకు విరుద్ధంగా వారు మాత్రం ఉపాధిపనిని తూతూమంత్రంగా చేస్తున్నారే తప్ప చిత్తశుద్ధితో ఉపాధికూలీలతో పని చేయించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే మండలంలోని పలుగ్రామాల్లో ఉపాధిహామీ పనిచేశారే కాని పనిచేసిన ప్రదేశంలో ఉన్నటువంటి చెత్తను తీసివేయలేదు. మరి ఎందుకు ఉపాధిపని చేస్తున్నారో తెలయలేదని గ్రామాల్లోని రైతులు గుసగుసలాడుతున్నారు. ఇలా తూతూమంత్రంగా పనులు చేస్తే కాలువల ద్వారా పంటలకు సాగునీరు ఎలా పారుతుందని గ్రామంలోని రైతులు వాపోతున్నారు. వారికూలీ వారికి పడితే సరి అనే విధంగా పనులు చేస్తుంటే క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడని వైనం అగుపిస్తుందని రైతులు, ప్రజలు ఆరోపిస్తునా న్నరు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనం రూ.307కు ఫీల్డ్‌అసిస్టెంట్లు పనులు కల్పిస్తున్నారా లేదా అనే దానిపై నిఘావేయాలని పలుగ్రామాల్లోని ప్రజలు, రైతులు సూచిస్తున్నారు.

## వెలుగోడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**వెలుగోడు, మే 28, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు జయంతి వేడుకలు టిడిపి మండల ప్రసిడెంట్ ముల్లా అబ్దుల్ కలాం, పట్టణ అద్యక్షులు మోమిన్ అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కళాశాల వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఎన్టీఆర్ వీరాభిమాని సీట్ల శ్రీను, వర్క్‌షాపులో ఎన్టీఆర్ చిత్రపటానికి మండల టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లుఅర్పించారు. ఈసందర్భంగా తెదేపా మండల అధ్యక్షులు ముల్లా కలాం, సీనియర్ టిడిపి నాయకులు అమీర్ అంజా, టౌన్ ప్రసిడెంట్ మోమిన్ రసూల్, డా.జాకీర్ హుశేన్, మండ్ల శంకర్‌రెడ్డి, రామానాయుడులు మాట్లాడుతూ తెలుగుగంగ రిజర్వాయర్‌నిర్మాణం చేపట్టి రాయలసీమ ప్రజల, రైతుల ఆకలిదప్పులు తీర్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలను రాజకీయ చైతన్యవంతులుగా చేసిన ఘనత కూడ ఆయనదే అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎల్లాల కృష్ణుడు హిదాయత్ అలీఖాన్, సయ్యద్ బాషా, అంబాల రామకృష్ణారెడ్డి, మాదవరం సుధాకర్‌రెడ్డి, సయ్యద్ బాష హుశేన్, భూపాల్ చౌదరి, మజిద్‌ఖాన్, కృష్ణారెడ్డి, తెలుగు రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక జీవనశైలి కారణంగా చాలమంది మానసిక ప్రశాంతతకు దూరం



**కర్నూలు విద్య, మే 28, ప్రభాతవార్త:** ఆధునిక జీవనశైలి కారణంగా చాల మంది మానసిక ప్రశాంతతకు దూరం అవుతున్నారని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరాజు అందోళన వ్యక్తం చేశారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్శిటి పరిపాలన భవనం నుండి నూతన లైబ్రెరి భవనం వరకునిర్వహించిన యోగా ంధ్ర రా ్యలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆయన యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్ ్సవ సందర ్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు వర్శిటిలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర మహోత్ ్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమంలో పాల్గొని యోగా గురించి తెలుసుకొని ఆచరించాల్సిందిగా ఆయన వర్శిటి వర్గాలకు ఆయన సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి అనారోగ్యాన్ని ఎదుర్కొవడానికి యోగాను మించిన సాధనం లేదని వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్ అభిప్రాయపడ్డారు. యోగాసానాలను క్రమం తప్పకుండా అభ్యాసం చేయడం వల్ల అనారోగ్యం దరిచేరకుండా చూసుకోవచ్చని వర్శిటి రిజిస్ట్రర్ డా.బి విజయ్‌కుమార్‌నాయుడు హితవు పలికారు. ఈర్యాలీలో వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి సిడిసి డీన్ ఆచార్య పివి సుందరానంద్, రిసెర్చ్ స్టడి డైరెక్టర్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎస్ వెంకటేశ్వర్లు, యోగా కో ఆర్డినేటర్ డా.బి కవిత, ఫిజికల్ డైరెక్టర్ పి శివకిశోర్‌తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యన్‌టిఆర్ 102 జయంతి వేడుకలు





**కోవెలకుంట్ల, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కీశే నందమూరితారకరామారావు జయంతిని రాష్ట్రప్రభుత్వం అదికారికంగా ప్రకటన చేయడముతో బుదవారము నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో యన్‌టిఅర్ చిత్రపటానికి పూల మాల వేసి పండుగా చేశారు అందులో బాగంగా కోవెలకుంట్ల మేజరు పంచాయితీలో ఈఓ ప్రకాశ్‌నాయుడు నేతృత్వంలో యన్‌టిఅర్ చిత్ర పటానికి పూలమాల వేసి అయన చేసిన వివిధ సంక్షేమ పథకాలనుకొనియాడారు. అలాగే స్థానిక తహశీలుదారు ప్రవన్‌కుమారరెడ్డి తన కార్యాలయంలో యన్‌టిఅర్ చిత్ర పటానికి పూలమాల వేసి అయన పేదలకు ప్రజలకు చేసిన మేలులను కొనియాడారు.

## తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌దే



**కర్నూలు విద్య, మే 28, ప్రభాతవార్త:** తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవా ్యప్తంగా చేసిన ఘనత స ్వర్గీయ నందమూరి రామరావుకే దక్కుతుందని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారకరామరావు జయంతిని రా ష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో వర్శిటి వీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈరోజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వీసీ ఘనంగా నివాళ్లు అర్పించారు తెలుగుజాతి ఆత్మగౌరవానికి ఆయన నిలువేత్తు నిదర్శనమని ఆచార్య బసవరాజు కొనియాడారు. అప్పటివరకు ముదరసిలుగా తెలుగువారికి ఓ గుర్తింపు తీసుకువచ్చింది రామరావు అని వర్శిటిరెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్ కొనియాడారు. పేద ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయకే దక్కుతుందని వర్శిటి రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు కీర్తించారు. తెలుగువారికి అండగా ఎన్టీఆర్ చిరస్మరణీయులని వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి నివాళ్లుఅర్పించారు. ఈకార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య పివి సుందరానంద్, రీసెర్చ్ స్టడిస్ డైరెక్టర్ ఆచార్య విశ్వనాథ్‌రెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డా.వెంకటేశ్వర్లుతో పాటు వివిధ భాగాల అధ్యాపకులుగా బోధనేతర సిబ్బది విద్యార్థులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్‌ను తనిఖీ చేసిన తాహశీల్దార్



**కోడుమూరు, మే 28, ప్రభాతవార్త ః** స్థానిక శ్రీరామచంద్ర సినిమా థియేటర్‌ను బుధవారం కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర ్భంగా ఆయన సినిమా మేనేజర్ సుబ్రమణ్యంతో మాట్లాడారు. ప్రభుత్వం సూచించే నియమాలను థియేటర్ల విధి విధానాలను తప్పక పాటించాలని సూచించారు. అంతే గాక థియేటర్లకు ఉండాల్సిన అనుమతులుండాలని, అంతే గాక సినిమా టెక్కట్ల ధరలు సూచించే పట్టికలను ప్రేక్షకులకు చూపించే విధంగా బోర్డులు ఉంచాలన్నార. అంతే గాక ఇదే విధంగా క్యాంటీన్ల దగ్గర కూడా ధరల వివరాలను తెలిపే విధంగా ఉంచాలన్నారు. వీటితో పాటు థియేటర్‌లో పార్కింగ్ వసూలు చేయరాదని, వీటిపై ఫిర్యాదులు వస్తే చర్యలుంటాయన్నారు. అదే విధంగా సినిమా థియేటర్ నిర్వహణకు ఉండాల్సిన అగ్నిమాపక కేంద్రం నుంచి ఎన్‌వోసి, ఎలెక్ట్రికల్ ఫిట్‌నెస్, లైసెన్స్, ఫాం బి సర్టిఫికెట్లు ఉండాలన్నారు. కొత్త సినిమాల విడుదల సమయంలో ప్రభుత్వం సూచించిన ధరలకే టికెట్ల విక్రయాలను చేపట్టాలన్నారు. వినోదం పేరుతో ప్రేక్షకులను దోపిడికి గురి చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈయన వెంట విఆర్వోలు ఎల్లప్ప, పరమేష్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.


## విష్ణువర్ధన్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కర్నూలు హాస్పిటల్, మే 28, ప్రభాతవార్త:** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మకుటం లేని నాయకులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ.శే.నందమూరి తారకరామరావు బడుగు బహీనవర్గాల ఆశాజ్యోతి, కారణజన్ములని కర్నూలు జిల్లా కో అపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పుల్లయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బానసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసందర ్భంగా టిడిపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార ్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి కనివిని ఎరగని రీతిలో మెజార్టీతో పార్టీని గెలిపించి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిన నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈసందర ్భంగా నందమూరి తారకరామరావుకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరినాద్ చౌదరి, యం ఎల్లప్ప, ఆర్ బాబురావు, నాగార్జున చౌదరి, బాలవెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మన్న, వెంకటేశ్వర్లు, కార ్యకర్తలు పాల్గొన్నారు.

## పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ ఎనలేని కృషి

**– టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి – ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**



**గడివేముల, మే28, ప్రభాతవార్త;** పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామావు (ఎన్టీఆర్) ఎనలేని కృషి చేశారని టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మండలకేంద్రమైన గడివేముల గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. టీడీపీ పార్టీని స్థాపించిన కేవలం 9 నెలల్లోనే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, సంజీవరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, దుబ్బ శీను, రఫీ, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా గోపాలస్వామి ప్రతిష్ట మహోత్సవం



**వెలుగోడు, మే 28, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలో బుధవారం శ్రీగోపాలస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. అంగరంగా వైభవంగా జరిగింది. గోపాలస్వామి విగ్రహాం గరత్మతుడు వినాయకస్వామి విగ్రహాలతో పాటు మిగతా విగ్రహాలను వేదపండితులు మంత్రోర్చనల మధ్య ప్రతిష్ట నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా నంద్యాల బ్లడ్ బ్యాంకు కమిటీ అచ్చు ఆధ్వర ్యంలో రక్తదానశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని నంద్యాల టూటౌన్ ఎస్‌ఐ హరిప్రసాద్, బిసి సంక్షేమ సంఘం నాయకులు కుమ్మరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, శ్రీనివాసకుమార్ సందర్శించి దాతలకు సర్టిఫికెట్లు పంపిణి చేశారు. వెలుగోడు ఎంపీపీ లాలం రమేష్, అబ్దులాపురం కృష్ణారెడ్డి, నంద్యాల యాదవ సంఘం నాయకులు పృద్వీరాజ్, లింగస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నంద్యాలకు చెందిన డ్యాన్స్ మాస్టర్ మానస, టీచర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిష్యురాలు క్లాసికల్ పాటలకు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు గాండ్ల శివన్న, వెంకటరమణ, పాపన్న, శ్రీనివాసులు, గురుమూర్తి యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, నారాయణయాదవ్‌లు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్ళు



**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:** టిడిపి పార్టీ కడపజిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహా నాడుకు బుధవారం మంత్రాలయం నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్ళు తరలివెళ్ళారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తదితర నాలుగు మండలాల నుండి టిడిపి కార్యకర్తలు, నాయకులు వెళ్ళారు. సుమారు 18 బసు ్సలు, 70 కార్లలో మహానాడుకు వెళ్ళారు. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి టిడిపి జెండాఊపి వాహనాలను పంపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు

**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:** యోగాతో మన ఆరోగ్యాలను పదిలంగా కాపాడుకోవచ్చని సూగూరు హెచ్‌ఎం లచ్చప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో విధ్యార్థులకు, సచివాలయ ఉద్యోగులకు, గ్రామ ప్రజలకు యోగాను చేయించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సుమారు నెలరోజుల పాటు యోగా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యోగాపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. కావున ప్రతిఒక్కరు తప్పకుండా ప్రతిరోజు యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామినాథం, హెల్త్ అసిస్టెంట్ రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి దివ్యశ్రీ, మహిళా పోలీస్ సులోచన, వెల్ఫేర్ అసిస్టెంట్ నవీన, విఏఏ సాయివంశీ, విఆర్‌ఓ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై చర్యలు

**– డిప్యూటీ ఎంపిడిఓ తెహరాహుస్సేన్**



**చాగలమర్రి, మే 28, ప్రభాతవార్త:** చాగలమర్రిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాబోవు వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపిడిఓ తెహరా హుసేన్ కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెహరాహుస్సేన్ మాట్లాడుతూ రాబోవు వర్షాకాల పరిస్థితులపై గ్రామాల్లో తీసుకోవాల్సినటువంటి చర్యలు, ఎస్‌డబ్ల్యుపిసిల నిర్వహణపై వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ మాసంలో నిర్వహణ, నీరు-మీరు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంసిఓ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం, ముత్తలూరు గ్రామాల్లో ఎంపిడిఓ తనిఖీలు

**రుద్రవరం, మే 28, ప్రభాతవార్త:** మండలంలోని నరసాపురం, ముత్తలూరు గ్రామాల్లో బుధవారం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యలోపం ఉందా అన్న అంశాని న్ని పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. యోగా రిజిస్ట్రేషన్, వివిధసర్వేలపై సమీక్షలు నిర్వహించి రికార్డులు తనిఖీ చేశారు. సర్వేల నిర్వహణపై సిబ్బంది సూచనలు అందించారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరంలోని టిడిపి పార్టీ కార్యాలయంలోటిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్104వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా టిడిపి జెండాను ఎగురవేశారు. అనంతరం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అనే నినాదంలో టిడిపి పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే సిఎం అయిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. కావున అందరూ ఎన్‌టిఆర్ చూపిన మార్గంలో పయనించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలంభాష, బూదిరెడ్డి, పైబావి వెంకటరెడ్డి, బారికి ఉరుకుంద, భీంరెడ్డి అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనుల్లో రైతన్న బిజీబిజీ

**:-ముందస్తు వర్షాలతో రైతుల్లో ఆనందం**
**:-సకాలంలోనే వర్షాలు కురిశాయంటున్న అధికారులు**
**:-మండలంలో పత్తివిత్తనాలు నాటిన రైతులు**



**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని రైతులు తమ వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. గతకొన్ని రోజులుగా మండలంలోని అన్ని గ్రామాల్లో వర్షం కురుస్తుండడంతో రైతన్న పొలం పనుల్లో నిమగ్నమయ్యాడు. పొలాలు చదును చేసుకోవడం, విత్తనాలు నాటడం తదితర పనుల్లోరైతులుఉన్నారు. మండలంలో ముఖ్యంగామాల పల్లి, రచ్చుమర్రి, సింగరాజనహళ్ళి. వగరూరు, వి.తిమ్మాపురం, చిలకలడోణ రాంపురం తదితర గ్రామాల్లోని రైతులు తమ పొలాల్లో పత్తి విత్తనాలను నాటుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సకాలంలోనే వర్షాలు కురిసినట్లు మండల వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు ప్రభుత్వం తరుపున పిల్లిపెసర, వేరుశనగ విత్తనాలను రాయితీపై అందిస్తున్నట్లు ఏఓ గణేష్ పేర్కొన్నారు. 50 శాతం రాయితీపై ఈ విత్తనాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. కావున రైతులకు అవసరమైతే ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్‌బికె కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.

## చలో సిద్దేశ్వరం సభను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలు, కరపత్రాలు విడుదల




**కోవెలకుంట్ల, మే 28, ప్రభాతవార్త:** ఈనెల 31న జరిగే చలోసిద్దేశ్వరంను విజయవంతం చేయాలని కోరుతూ కోవెలకుంట్లలో వివిధ సంఘాల నాయకులు గోడపత్రికలు, కర పత్రికలు విడుదల చేశారు. కోవెల కుంట్ల గాంధీసెంటర్‌లోని కా మ్రేడ్ జీవికొండారెడ్డి స్మారకగ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో కోవెలకుంట్లకు చెందిన ప్రజాసంఘాల నాయకులు, కులసంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి విశ్రాంత గ్రంథాలయాధికారి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీమ రైతుల శాశ్వత కరువునివారణకు సిద్దేశ్వరం అలుగును సత్వరమే నిర్మించాలన్నారు. గుండ్రేవుల, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టు, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులు జోలదరాశి, రాజోలిప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. కృష్ణానది యాజమాన్యబోర్డును కర్నూలులో ఏర్పాటుచేయాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు ప్లంజ్‌పూల్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని నాయకుల డిమాండుచేశారు. ఈ సమావేశంలో సిపిఎం సుధాకర్, కుందుపరిరక్షణ సమితి నాయకులు పేరాశ్రీధర్‌రెడ్డి, కుందుపోరాటసమితి నాయకులు అప్పపోగువెంకటసుబ్బయ్య, రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున బందే ఓబులేసు, రాయలసీమ జాయింటు యాక్షన్ కమిటీ నాయకులు రామచంద్రరాజు, కరీంబాష, షమీం, వడ్డెరసంఘం నాయకులు వడ్డెసుబ్బరాయుడు, ఆర్‌టిసి కార్మిక నాయకులు బాలయ్య, మహేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయ యుటిఎఫ్ నాయకులు వెంకటేశం, హోలియదాసరిసంఘం నాయకులు రాముడు, యువసమాఖ్య నాయకులు రాంపుల్లయ్య, సుబ్బారెడ్డి, కోవెలకుంట్ల ఎంఆర్‌పిఎస్ నాయకులు కొమ్ముసుబ్బరాయుడు, రైతు సంఘం ఎగ్గోని ఓబులేసు, దిబ్బరాజు, శేఖర్, సయ్యద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఉదారత

**– పాఠశాల అభివృద్ధికి రూ.60వేల విరాళం**



**రుద్రవరం, మే 28, ప్రభాతవార్త:** ఉన్నతస్థాయికి చేరుకోవడానికి కారణమైన పాఠశాల రుణం తీర్చుకోవడానికి అందిన అవకాశాన్ని రుద్రవరం కన్యకాపరమేశ్వరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పూర్వపు విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. పాఠశాలలో చదువుకుని వివిధస్థాయిలో ఉన్నా, వివిధప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈనెల11న పాఠశాలలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనంలో పాఠశాల అభివృద్ధికి తమ చేయూత అందించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో పూర్వవిద్యార్థులు బుధవారం పాఠశాలలో రూ.60వేల విరాళాన్ని ప్రదానోపాధ్యాయులు సుబ్బరాయుడుకు అందజేశారు. ఈ మొత్తాన్ని పాఠశాల ప్రార్థనా స్థలంలో బండపరుపు ఏర్పాటుకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల తమకు పునాది వేసిందని, పునాదికి తోడుగా తాము నిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు సుబ్బరాయుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ముందుకు వస్తున్న 2002-2007 బ్యాచ్ విద్యార్థులను అభినందించారు. మిగిలిన బ్యాచ్‌ల విద్యార్థులు ఇదే ప్రేరణతో పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో చదివి జీవితాన్ని మలుచుకున్న ఈ విద్యార్థులు తమ బుద్ధిబలంతోనే కాదు, మమకారంలోను మైలురాళ్లుగా నిలిచారని నిరూపించుకున్నారని పలువురు కొనియాడుతున్నారు.

# నాడు గంజాయిరాష్ట్రం .. నేడు గంజాయి రహిత రాష్ట్రం మనది

**: పాక్షన్‌ను రూపుమాపిన పార్టీ.. తెలుగు దేశం తెలుగు దేశం**

**: స్వేచ్ఛాయుత వాతావరణంలో పరిపాలన టిడిపికే సాధ్యం**

**నంద్యాల, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో 2019నుండి ఎక్కడ చూసిప గంజాయి కిక్కుతో ఊగి పోయిన రాష్ట్రానినేడు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసిన ఘనగ ఒక్క చంద్రబాబునాయుడుకు దక్కిందని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. కడపలో మహానాడు రెండవ రోజును ప్రతినిదుల సభనిర్వహించారు. ఇందులో బారీగా జనం తరలి రావడము జరిగింది. ఈసందర్భముగా సభను ఉద్దేశించి రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ నాటి వైసిపి పాలనలో తెలుగు తమ్ముల్లు దినగండము నూరేల్లుగా జీవించారు. ఎవరు ఎక్కడ ఉన్న వెతికి మరీ వెంటాడి అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. అలాగే రాష్ట్రాని పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రాలేక పోయారని ఉన్న వారు కూడా పలాయమని





పారి పోయారని చెప్పారు. నేడు పెట్టుబడులు పెట్టడానికి క్యూ కట్టుతున్నారని అది మన ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి మేము మేము అంటు వస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన భయం భయంతో ప్రజలు గడిపారని చెప్పారు. శాంతి యుతముగా దర్నాలు ర్యాలీలు బహిరంగ సభలు పెట్టుకోవడానికి భయపడే విదముగా చేశారు. చివరకు మన మంత్రి నారాలోకేష్ బాబు యువగళం పాద యాత్రను అడుకున్నారు. అందులో మైకు కూడా లేకుండా చేయడము జరిగింది. చివరకు స్టేజి లేకుండా చేయడముతో చిన్న స్టూలు మీద నిలబడి మైకు లేకుండా జనముతో కలిశారని చెప్పారు. గంజాయితో యువత తూలిందని దాని ప్రభావముతో స్త్రీలు బయట తిరగ లేక పోయారని చెప్పారు. అక్రమ కేసులు పెట్టి ప్రతి నాయకుడిని బెదిరించారని చెప్పారు. నాడు తెలుగు దేశం ప్రభుత్వం సీమను సశ్యశామలు చేయడానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఎడారి లాంటి సీమలో డ్రిప్పు ఇరిగేషన్ ఏర్పాటు చేసి రైతులను అదుకున్న ఘనత తెలుగు దేశంపార్టీ నారా. చంద్రబాబునాయుడిదని చెప్పారు. అలాగే గతంలో సీమలో ఫ్యాక్షన్ కూకటి వెల్లలాగా భూమిలో పాతుకుని ఉండేదని అలాంటి ఫ్యాక్షన్‌ను చంద్రబాబు నాయుడు తీసుకున్న కఠినమైన నిర్ణయాల వల్ల నేడు ఫ్యాక్షన్ మటుమాయమైందని చెప్పారు. నాడు కొంత కష్టముగా ఉన్న కూడా నేడు సీమలో ప్రతి ఒక్కరు గుండెల మీద చెయ్యి వేసుకుని ప్రశాంతముగా అరు బయట నిద్రిస్తున్నారని చెప్పారు. అలాగే ఈయన అమలు చేసిన విదానాలతో సీమలో బాంబులు అనేవి ఎక్కడకనిపించకుండా పోయాయని చెప్పారు. నాడు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ఫ్యాక్షన్ నాయకులు నిద్ర లేని రాత్రులు గడిపేవారు నేడు అలాంటి వాటికి స్వప్తి చెప్పి ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారంటే అది ఒక్క చంద్రబాబు నాయుడికి సాద్యమైందని చెప్పారు.

# సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు..!

**ఆదోని మే 28 ప్రభాతవార్త.**
సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనేది పార్టీ సిద్ధాంతంగా మార్చారు కర్నూలు జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆదోని పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల హారం వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, తెలుగు యువ నాయకులు సిద్ధార్థ నాయుడు అలానే సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు. ఈ సందర్భంగా భూపాల్ చౌదరి మాట్లాడుతూ మన పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు తేజం, తెలుగు ప్రజల ఆత్మగౌరవ శిఖరం, తెలుగు పౌరుషం, సినీ రాజకీయ సార్వభౌముడు నందమూరి తారక రామారావు గారి జయంతి. తెలుగు జాతి మొత్తం అభిమానించే, ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికే పండుగ రోజు. ప్రతి ఒక్కరూ స్మరించుకునే రోజు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం మనం చరిత్రలో చూడలేదు. ఎన్టీఆర్ తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్ట్‌గా ఎదగడం.. ప్రజల కోసం పార్టీ పెట్టి 9 నెలల్లో ముఖ్యమంత్రి కావడం ఒక అరుదైన చరిత్ర...ఎన్టీఆర్ పేరు తలుచుకుంటే చాలు. నరాల్లో ఉత్తేజం వస్తుంది...ఎన్టీఆర్ అంటే వ్యక్తి కాదు సమ్మోహన శక్తి. ఎన్టీఆర్ మాటే మంత్రం... దేశ రాజకీయాల్లో అంతటి ఆకర్షణ కలిగిన నాయకుడు ఇప్పటికీ లేదు. పార్టీ పెట్టి 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన రికార్డ్ మరెవ్వరికీ లేదు. అది ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకం. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా. రైతుకు నేస్తం. తాడిత పీడితులకు ధైర్యం. యువతకు భవిష్యత్తు. మహిళలకు అండ. కార్మికులకు అభయం. అన్ని వర్గాలు కీర్తించే నాయకుడు.



## పట్టుబడ్డ మద్యాన్ని ధ్వంసం చేసిన పోలీసులు

**- మద్యం విలువ రూ.1.44 లక్షలు**



**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో గతంలో పట్టుబడ్డ కర్ణాటక మద్యాన్ని ధ్వంసం చేసినట్లు సిఐ పుల్లెం రామాంజులు బుధవారం విలేకరులకు తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మద్యాన్ని ట్రాక్టర్‌తో ధ్వంసం చేశామన్నారు. నాగులదిన్నె రోడ్డులో ఈ మద్యాన్ని నాశనం చేసినట్లు వెల్లడించారు. ఈ మద్యం 3606 టెట్రా పాకెట్లు కాగా బహిరంగా మార్కెట్‌లో ఈ మద్యం సుమారు రూ.1.44 లక్షల విలువ ఉంటుందన్నారు. వీరివెంట విఆర్ఓ భీమన్నగౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కర్షకుడిని కాటేసిన.. కరెంటు

**- కౌలురైతు మృత్యువాత**

**- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు**

**మంత్రాలయం, మే 28, ప్రభాతవార్త:**



మంత్రాలయం మండలంలో బుధ వారం ఓ కర షకుడిని కరెంటు కాటేసింది. దీంతోరైతు మృత్యువాత పడ్డాడు. వివరాల మేరకు మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని 52-బసాపురం గ్రామానికి చెందిన పిచ్చికుంట్ల శంకరన్న(45) అనేరైతు గ్రామంలో నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకుతీసుకొని సాగుచేస్తున్నాడు. ఇందులో భాగంగానే తనభార్య అయిన పార్వతితో కలిసి పొలం పనులకు వెళ్ళాడు. పొలంలో గుంటుక పాస్తుండగా పొలానికి నీరు కట్టడానికి మోటర్‌ను వేయడానికి వెళ్ళాడు. అయితే రైతు మోటర్‌ను ముట్టుకోగానే విద్యుత్‌షాక్ తగిలింది. రైతు వెంటనే కింద పడిపోయాడు. రైతును వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కుటుంబ పెద్దదిక్కు మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు రోదించారు. మృతిచెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తెలిపారు.

## మురుగునీరు తొలగింపు

**వార్త ప్రభావం**



**చాగలమర్రి, మే 28, ప్రభాతవార్త**
మండలంలోని మల్లివేముల గ్రామంలో మురుగునీటినిల్వపై రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అందరినీ అప్రమత్తం చేస్తూ వార్తదినపత్రికలో బుధవారం "మురుగునీరు తొలగించండి" అన్నశీర్షికన వార్త ప్రచురితమైంది. ఈవార్తా కథనానికి అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ఎస్‌సికాలనీలో మురుగునీరు తొలగించి బ్లీచింగ్‌పౌడరు చల్లించారు. అలాగే పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కలిగించారు. అసౌకర్య ంగా ఉన్న మురుగునీటిని తొలగించేందుకు ప్రత్యేక చొరవ చూపిన వార్తదినపత్రికకు మల్లివేముల ఎస్‌సికాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంచార వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- వైద్యాధికారిణి కావ్య**

**రుద్రవరం, మే 28, ప్రభాతవార్త**
మండలంలోని అప్పనపల్లె గ్రామంలో గ్రామీణ సంచార చికిత్స వైద్యశిబిరాన్ని బుధవారం ఇంచార్జి వైద్యాధికారిణి కావ్య ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డా.కావ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసే సంచారచికిత్స వైద్యసేవలను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. మనరాష్ట్రంలో మొదట కోవిడ్ కరోనా కేసు నమోదు కావడంతో ప్రజలు మనిషి మనిషికి దూరం పాటించి మాస్కులు ధరించి చేతులను తరుచూ సబ్బుతో శుభ్రం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలం వస్తున్నందున ప్రజలు ఇంటిపరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలేకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరలో ఎంఎల్‌హెచ్‌పి సువర్ణ, వసుంధర, ఆశవర్కర్లు, 104 సిబ్బంది ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ రత్నరాధిక ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

**: స్వర్గీయనందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలతో నివాళ్లులు**

**: రెండు తెలుగు రాష్ట్రాలలో విశ్వవిఖ్యాత చాటి చెప్పిన మహనీయుడు ఎన్‌టిఆర్**

**ఆత్మకూరు, మే28, ప్రభాతవార్త:**
రెండు తెలుగు రాష్ట్రాలలో విశ్వవిఖ్యాత చాటి చెప్పిన మహనీయుదుని సేవలు మరవలేనివి అని ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక తెలిపారు. బుధవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో 102వ ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ 1984 సంవత్సరంలో టిడిపి పార్టీని స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు అందించిన చరిత్ర ఆయదని తెలిపారు. పేదోడికి ఒక రూపాయాకే కిలో బియ్యం అందించిన చరిత్ర ఆయనకు దక్కిందన్నారు. రైతుల శ్రేయోస్సు కోసం పాటుపడుతూ రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టును అభివృద్ధి చేసే దిశగా పోత్తిరెడ్డిపాటు హెడ్‌రెగ్యులేటర్ నుంచి తెలుగు గంగా ప్రాజెక్టును నిర్మించి ప్రజలకు, రైతులకు సాగునీరు అందించిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని తెలిపారు. నేటికి ఎన్‌టిఆర్ సినిమాలు, పార్టీల క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉందని వివరించారు. 3రోజుల పాటు ఆయన జయంతి వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు సారద్యంలో లక్షల సంఖ్య జనసమీకరణలో కడపజిల్లాలో మహనాడు కార్యక్రమం పెద్దఎత్తున్న నిర్వహించి విశ్వవిఖ్యాత నటస్వరూపాని మరోసారి



ప్రజలకు గుర్తించే విదంగా సాటి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మనోహార్, ఆర్‌ఐ ఆంజనేయులు, మండల సర్వేర్ రాజశేఖర్, విఆర్‌ఓ వెంకటరమణ, మళాలి, శాలు, శ్రీనివాసులు, నాగభూషనం, అబ్దుల్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## బైర్లూటి చెంచు గూడెంలో పరిశుభ్రత దినోత్సవంపై అవగాహన

**: వైద్యాధికారులు గోపాల్, పవన్ కుమార్**



**ఆత్మకూరు, మే28, ప్రభాతవార్త:**
పరిశుభ్రత దినోత్స వం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని బైర్లూటి చెంచు గూడెంలో ప్రాధామిక వైద్యాధికారులు గోపాల్, పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు ఋుతుక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధి కారులు మాట్లాడుతూ గిరిజన గూడెలలో నివశించే చెంచు గిరిజనులు, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా పాటించాలని గుర్తు చేశారు. ఋుతు క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి రోజు సాన్నం చేయడం ముందు నుంచి వెనుకాల వరకు వ్యక్తిగత బాగాలను శుభ్రం చేసుకోవాలని వివరించారు. శానిటరీ ప్యాడ్స్ వాడాలని 6గంటల కంటే ఎకు క్కవగా ఎప్పుడు వినియోగించకూడదని తెలిపారు. ప్యాడ్స్ మార్చుకున్న తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. తడిచిన లో దుస్తులు వెంటనే మార్చుకోని ఉతికి ఎండలో ఆరావేసుకోవాలని వివరించారు. నీళ్ళు ఎక్కువగా త్రాగడం పోషకాహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ దీపిక, హెల్త్ ఆసిస్టెంట్ బేజి జ్యోతి, చెంచు గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కాశీవిశ్వేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ట



**కొత్తపల్లె, మే 28, ప్రభాతవార్తః** మండలంలోని కొత్తగుమ్మడాపురం గ్రామంలో నూతనంగానిర్మించిన కాశీవిశ్వేశ్వరస్వామి వార్ల ఆలయంలో విగ్రహా ప్రతిష్ట మహో త్ స వ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, బుత్విక్‌వర్ణపూజ, మాతృకాపుజనం, నాందిపూజ, ప్రధాన కలశస్థాపన, నవగ్రహావాస్తు మండలధారణ, యంత్రాభిషేకం, మహామంగళ హారతి వంటివిశేష పూజలు వేదపండితులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ పూజ కార్య క్రమాలు నిర్వహించారు. సాయంకాలం వేళలో యగశాల ప్రవేశం, అంకురార్పణ, గ్రామోత స్ వం అగ్నిప్రతిష్టాపన, దీక్షాహోమం, జలాదివాసం, మంత్రపుష్పం, మంగళహారితి పూజలు అనంతరం తీర్థప్రసాదం ఆశీర్వవచనం వంటి పూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## రైల్వే ట్రాకు వెంబడి పశువులు, గొర్రెలను వదలొద్దు

**- ఆర్‌పీఎఫ్ ఎస్ఐ బి.మల్లేశ్వరయ్య**

**ఆదోనిలీగల్, మే28, ప్రభాతవార్త;** రైల్వే ట్రాకుల వెంబడి పశువులు, గొర్రెలను వదలరాదని ఆర్‌పీఎఫ్ ఎస్ఐ బి.మల్లేశ్వరయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని సాదాపురం గ్రామంలో పశువులు, గొర్రెల యజమానులకు అవగాహన కల్పించారు. రైల్వే ప్రాంతాల్లో, రైల్వే ట్రాకు వెంబడి పశువులను మేపడం, ట్రాక్ దాటడం చేయకూడదన్నారు. అలా చేయడం వల్ల రైల్వే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వాటి వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందన్నారు. అలాంటి ప్రమాదాలకు పాల్పడితే రైల్వే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ ఎన్.రాజేంద్రప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## సుండిపెంటలో ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి



**శ్రీశైలంప్రాజెక్టు, మే28, ప్రభాతవార్త**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో బుదువారంనాడు దివంగత నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామరావు 102 వ జయంతి వేడుకలను శ్రీశైలమండలం తేదేపా ప్రదానకార్యదర్శి నాగేళ్ల సురేష్, ఆధ్యక్షులు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి ని పురస్కరించుకోని ముందుగా పార్టీ శ్రేణులు వేస్టన్ కాలనీలో గల నందమూరి తారక రామారావు విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. తదుపరి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పార్టిని స్థాపించి రాజకీయ రంగంలో ఆయన అనేక రకమైన సేవలను అందించారని కొనియాడారు. అదే విధంగా చిత్రకళారంగంలో కూడా అయన తనదైన శైలిలో చేరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. రాజాకీయ రంగంలో పేదవాని అబివృద్ధికి సంచలనమైన విధానపరమైన మార్పులను తీసుకువచ్చి పేదల గుండెల్లో నిలిచేపోయేలా పాలన సాగించాడని తెలిపారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తేదేపా నాయకులు జంకె రామసుబ్బారెడ్డి, ఉమామహేశ్వరరావు, రూపాస్, అడుసుమల్లి సుబ్బారావు, గుండయ్య, గాదం మల్లేష్, జావిద్, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం, యోగా తోనే మనస్సు తేలిక పడుతుంది.



**గోనెగండ్ల, మే, 28, ప్రభాతవార్త**
ధ్యానం, యోగాతోనే ప్రతి ఒక్కరికి మనస్సు తేలిక పడుతుందని ఎంపీడీవో మణిమంజరి , ఈవోఆర్డీ ఆనంతశయన అన్నారు, బుధవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉద్యోగులు, అధికారులు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణిమంజరి మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ 21వరకు ఏపీని యోగాంధ్రగా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యోగా, ధ్యానం ద్వార కలిగే లాభాలను ఆమె వివరించారు. త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు మండలాలలో ప్రతి గ్రామం నుంచి ఇద్దరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు గ్రామంలోని ప్రజలచే యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార లాభాలు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అంతా జూన్21 లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఇతర

## తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా..
# చంద్రబాబు నాయుడు ఎన్నిక...

**: టీడీపీ రాష్ట్ర కార్యానర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణ మ్మహర్షం వ్యక్తం చేశారు.**

**ఆదోని మే 28 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక అయినా సందర్భంగా ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ హార్షం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ కుటుంబ సభ్యులకు అండగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నారాన్ని ఆమె అన్నారు 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక టీడీపీ శ్రేణులలో హార్షం వేక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్య క్షులు గుడిసె శ్రీరాములు. టీడీపీ రాష్ట్ర బీసీసెల్ మాజీ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్. గణేకల్ యల్లప్ప బంగారుబాబు బాబురావు చిరంజీవి భారత్ వీరేష్ టీడీపీ నాయకులు హర్షం వక్తం చేశారు

## తిక్కారెడ్డిని కలిసిన పెద్దకడబూరు మండల టిడిపి నాయకులు..



**పెద్దకడబూరు మే 28 ప్రభాతవార్త:**
కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ని పెద్దకడబూరు మండల టిడిపి నాయకులు దశరథ రాముడు కురవకృష్ణ మబ్బు ఆంజినయ్య కటిక బాబు దస్తగిరి తదితర వివిధ గ్రామాల నాయకులు కలిశారు బుధవారం పెద్దకడబూరు నుండి కడప మహానాడుకు ప్రత్యేక వాహనాల్లో ఆ గ్రామాల టిడిపి నాయకులు తరలి వెళ్లారు మహానాడులో పాల్గొని తమ అభిమాన నాయకులను కలిశారు అలాగే కంపదహాల్ టిడిపి నాయకులు మునెప్ప బసలదొడ్డి టిడిపి నాయకులు మల్లికార్జున అయ్యప్ప యోహాన్ మేఘడోనా కాళ్ల ఉసేని హెచ్ మురవణి చెన్నకేశవ నర్సిరెడ్డి తదితర టిడిపి నాయకులు టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి ఆయన సోదరుడు రామకృష్ణారెడ్డి లను కలిశారు టిడిపి మహానాడు పండగ వాతావరణం జరుపుకోవడం అభినందనీయమని టిడిపి నాయకులు ఉన్నారు

## నాటుసారా తయారిదారులపై తీవ్రమైన కేసులు



**కర్నూలు హాస్పిటల్, మే 28, ప్రభాతవార్తః**
నాటుసారా తయారిదారులపై తీవ్రమైన కేసులు ఉంటాయని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. నవోదయం 2.0లో భాగంగా నాటుసారా తయారీదారులపై దాడులు నిర్వహించడం జరిగింది, కల్లూరు మండలం పొలంపల్లి తాండలో దాడులు నిర్వహించి సుమారు 1325 లీటర్ల నాటుసారాకు ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేయడంజరిగింది. తదుపరి నాటుసారాకు ఉపయోగపడు బెల్లం ఊట ఏవరిదని తగు విచారణ తరువాత కేసు నమోదుచేయడం జరుగుతుందన్నారు. నాటుసారా తయారుచేయడం, అమ్మడం, రవాణా చేయడం నేరమని తెలిపారు. ఇకమీదట ప్రతినిత్యం దాడులు నిర్వహిస్తు ఏవరైతే క్రమానుగతంగా నాటుసారాను తయారుచేస్తారో వారిపై తీవ్రమైన కేసులు పదే పదే పెట్టడం జరుగుతుందన్నారు. ఈదాడుల్లో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ రాజేంద్రప్రసాద్, ఇఎస్ టిఎఫ్ రెహనా, నవీన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, కర్నూలు మరియు సిబ్బంది ఈరన్న, రామలింగ, ఈరన్న చంద్రపాల్ పాల్గొన్నారు.